15- 4- 26 rakshana_praja jyothi Medhak.qxd 4/15/2026 12:07 AM Page 1

మన రాజధాని
# రక్షణ
నిజం మా బలం
బాపట్ల | గుంటూరు | పల్నాడు
బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు : 4

## గురుకులంలో మంత్రి సడన్ విజిట్

- మంత్రి ఆకస్మిక పర్యటన
- విద్యార్థులకు ఉన్న మౌలిక వసతుల పరిశీలన
- పాఠశాల విద్యార్థులతో మంత్రి భేటీ



యద్దనపూడి అంబేద్కర్ గురుకులంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. గురుకులాలు, వసతి గృహాల అభివృద్ధికి రూ.143 కోట్లతో మరమ్మత్తులు చేపట్టామని ప్రభుత్వం పేర్కొంది.

వివరాలు 2లో..

యద్దనపూడి రక్షణ న్యూస్

ప్రకాశం జిల్లా దర్శి డిగ్రీ కాలేజీకి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. మంగళగిరిలో జరిగిన శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించగా, లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.



## దర్శి డిగ్రీ కాలేజీకి
# నిధులు ఇవ్వండి సార్....

- దర్శి డిగ్రీ కాలేజీకి శాశ్వత భవనాల అవసరం వివరించిన లక్ష్మి
- నిధుల కేటాయింపుపై సానుకూలంగా స్పందించిన నారా లోకేష్
- అంచనాలు పంపించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచన

### లోకేష్‌కు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వినతి

మంగళగిరి రక్షణ న్యూస్

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

మిగతా 2 లో



## అణగారిన వర్గాల అభివృద్ధి కూటమి లక్ష్యం

మంత్రి గొట్టిపాటి

- అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా సీఎం చంద్రబాబు దృష్టి
- అంబేద్కర్ జయంతి ఏడుకొండలు పాల్గొన్న గొట్టిపాటి

అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించి సంతమాగులూరులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్, పీఎం సూర్యఘర్ పథకాలతో అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

వివరాలు 2లో..

అద్దంకి రక్షణ న్యూస్

## అమరావతిలో సంక్షేమానికి శ్రీకారం

- అమరావతిలో అన్న క్యాంటీన్ ప్రారంభం
- సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి వేగం
- ప్రజలకు , కార్యకర్తలకు ఆహ్వానం



వివరాలు 2లో..

రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో పర్యటించి అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్ల విస్తరణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో మరిన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ఆశ భావం వ్యక్తం చేశారు.

పెదకూరపాడు రక్షణ న్యూస్





## వేగం మింగేసిన చిన్నారి ప్రాణం

మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల చిన్నారి వెరోనిక అనే బాలిక మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ర్యాష్ డ్రైవింగ్ కారణంగా జరిగిన ఈ ఘటనపై కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్నారు.

వివరాలు 2లో..

మంగళగిరి రక్షణ న్యూస్

- నిర్లక్ష్య ర్యాష్ డ్రైవింగ్‌తోనే ప్రమాదం
- కుటుంబాన్ని కుదిపేసిన ప్రమాదం
- కుటుంబ సభ్యుల ఆగ్రహం తోనే పోలీసుల దర్యాప్తు ప్రారంభం

# దర్శి డిగ్రీ కాలేజీకి నిధులు ఇవ్వండి సార్...

మొదటి పేజీ తరువాయి

హాజరైన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఈ సందర్భంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో ఉన్న డిగ్రీ కాలేజీకి శాశ్వత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. తరగతి గదుల కొరత కారణంగా విద్యా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం కష్టమవుతోందని ఆమె పేర్కొన్నారు. దీనిపై స్పందించిన నారా లోకేష్ కళాశాల భవనాల నిర్మాణానికి సంబంధించి అవసరమైన అంచనాలను సిద్ధం చేసి పంపించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించాలని తెలిపినట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. ప్రభుత్వం నుంచి త్వరలోనే నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

## అమరావతిలో సంక్షేమానికి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

**పెదకూరపాడు రక్షణ న్యూస్**

పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతిలో రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 'అన్నా క్యాంటీన్'ను ఆయన స్వయంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 అన్నా క్యాంటీన్లను ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు వేగంగాకొనసాగుతున్నాయి. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో అన్నా క్యాంటీన్ ప్రారంభం కావడం సంతోషకరమని తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో పెదకూరపాడు, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ తదితర మండల కేంద్రాల్లో కూడా అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## అణగారిన వర్గాల అభివృద్ధి కూటమి లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

**అద్దంకి రక్షణ న్యూస్**

అద్దంకిలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా సంతమాగులూరులో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి పిల్లలు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే అణగారిన వర్గాలకు రాజకీయ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా పీఎం సూర్యఘర్ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఉచిత విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని, వేసవి ముగిసేలోపు పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి తెలిపారు.

# వేగం మింగేసిన చిన్నారి ప్రాణం

మొదటి పేజీ తరువాయి

**మంగళగిరి రక్షణ న్యూస్**

మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం విషాదానికి దారితీసింది. ప్రసవం నిమిత్తం మంగళగిరి పుట్టింటికి వచ్చిన పెదకాకానికి చెందిన వాసంతి కుటుంబంలో ఈ ఘటన తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. వాసంతి పెద్ద కుమార్తె విరోనికను ఉదయం బైక్‌పై పెదకాకానిలో ఉన్న తండ్రి వద్దకు దించేందుకు ఆమె మేనమామ తీసుకెళ్తుండగా ప్రమాదం జరిగింది. గౌతమ బుద్ధ రోడ్ పైకి రాగానే వేగంగా వచ్చిన కారు బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మూడేళ్ల చిన్నారి విరోనిక అక్కడికక్కడే మృతి చెందింది. బైక్‌పై ప్రయాణిస్తున్న మేనమామ కూడా గాయపడ్డట్లు సమాచారం. ప్రమాద సమయంలో కారును పట్టణానికి చెందిన ఓ వైద్య విద్యార్థిని నడుపుతున్నట్లు సమాచారం. ర్యాష్ డ్రైవింగ్ కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ చిన్నారి మరణానికి కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటన అనంతరం విరోనిక కుటుంబ సభ్యులు, బంధువులు మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. నిందితురాలిని కఠినంగా శిక్షించాలని, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకుని మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# గురుకులంలో మంత్రి సడన్ విజిట్

మొదటి పేజీ తరువాయి

**యద్దనపూడి రక్షణ న్యూస్**

బాపట్ల జిల్లా యద్దనపూడిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటగది, బాత్రూములను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో రూ. 143 కోట్లతో మరమ్మత్తులు చేపట్టామని మంత్రి వెల్లడించారు. పేద విద్యార్థుల విద్య, సంక్షేమంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని ఆయన స్పష్టం చేశారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**బాపట్ల రక్షణ న్యూస్**

బాపట్ల జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన ఏప్రిల్ 14న బాపట్ల అగ్నిమాపక కేంద్రంలో జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీ కె. వినయ్ గారి ఆధ్వర్యంలో అగ్ని అమరవీరులకు స్మృతి కవాతు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాద నివారణకు సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అప్రమత్తతపై అధికారి ప్రసంగించారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలు, సముదాయాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అగ్నిమాపక మరియు రెస్క్యూ పరికరాల ప్రదర్శన స్టాల్‌ను ప్రజల సందర్శనార్థం ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక కేంద్ర అధికారి జి. రామ సిద్ధార్థ, పరిశ్రమలు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు మాజీ సైనికుల నివాళులు



**బాపట్ల రక్షణ న్యూస్**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ సైనికులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్ భారతీయుడు కావడం గర్వకారణమని అన్నారు. దేశానికి అత్యంత శక్తివంతమైన, ఆదర్శప్రాయమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడైన అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున అంబేద్కర్‌కు జోహార్లు తెలియజేస్తూ భారతమాతకు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సభ్యులు మరియు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు అధికారుల నివాళులు



**గుంటూరు రక్షణ న్యూస్**

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సి.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని తెలిపారు. అలాగే అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ రాంబాబు, సి.ఎం.ఓ.హెచ్ డాక్టర్ శాంతి కళ, మేనేజర్ బాలాజీ బాషా తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే మహోన్నతలుగా సాధ్యం




**బాపట్ల రక్షణ న్యూస్**

స్థానిక శ్రీ భావపురి విద్యాసంస్థల్లో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ ఆవల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మానవత స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య వలన మాత్రమే వ్యక్తి అంబేద్కర్ వంటి మహోన్నతుడిగా ఎదగగలడని తెలిపారు. అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, ఉచిత విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి సమానత్వానికి మార్గం చూపారని పేర్కొన్నారు. అలాగే పేదలకు కేజీ నుంచి పీజీ వరకు విద్య అందుబాటులోకి రావడం ఆయన ఆలోచనల ఫలితమని చెప్పారు. యువత కష్టపడి చదివి ఆర్థిక స్వేచ్ఛతో జీవించాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్‌కు ఘన నివాళి



**బాపట్ల రక్షణ న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు బాపట్లలోని ఎంపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన దేశానికి అందించిన రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. నాయకులు మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను ప్రతిపాదించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాదు నాగేశ్వరావు, పటాన్ రాజేష్, భోగిరి రామారావు, భోగిరి పృథ్వీరాజ్, నర్రా ఏడుకొండలు, బడుగు పృధ్వీరాజ్, మద్దాల పాపయ్య, గవిని దుర్గ ప్రసాద్, దయరావు, నీలాంబరం, గద్దె హేమసుందరావు, ఏ నారాయణ, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా



**చిలకలూరిపేట రక్షణ న్యూస్**

పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మాజీ మంత్రి విడదల రజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజని ఆధ్వర్యంలో నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌ఆర్టీ (చీ=) సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ముందడుగు వేస్తామని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

15- 4- 26 rakshana_praja jyothi Medhak.qxd 4/15/2026 12:07 AM Page 4



# పోలేరమ్మ దర్శనం పూర్వజన్మ సుకృతం



### కాకుమాను రక్షణ న్యూస్

ప్రముఖ సినీ దర్శక నిర్మాత బండ్ల గణేష్ సోమవారం కొండపాటూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం తనకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని బండ్ల గణేష్ తెలిపారు. ఈ దర్శనం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకోవడం తనకు మానసిక ప్రశాంతతను కలిగించిందని ఆయన తెలిపారు.

# మంగళగిరిలో హైటెన్షన్

## నాలుగు రోజుల దీక్ష అనంతరం విరమణ



గుంటూరు జిల్లా మంగళగిరిలో బీసీ హక్కుల కోసం బిసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ చేపట్టిన ఆమరణ దీక్ష ఉద్రిక్తతకు దారితీసింది. దీక్షా శిబిరం వద్ద కార్యకర్తలు రోడ్డుపై ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. దీక్షా శిబిరం వద్దకు భారీగా పోలీసులు చేరుకుని రోడ్డుకు అడ్డంగా కూర్చున్న కార్యకర్తలను అరెస్టు చేసి మంగళగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైవేపై ఆందోళన చేసిన వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, నాలుగు రోజులుగా దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి కూడా స్పందించలేదని తెలిపారు. అమరావతి పేరుతో అవినీతి జరుగుతోందని ఆరోపిస్తూ, దీనిపై ఆధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. త్వరలో గవర్నర్‌ను కలుస్తామని తెలిపారు. అయితే, నాలుగు రోజుల దీక్ష అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మరియు కాపు సంఘం నాయకుల సమక్షంలో నిమ్మరసం తీసుకుని రామచంద్ర యాదవ్ తన దీక్షను విరమించారు. అనంతరం వైద్య పరీక్షల కోసం ఆయనను మణిపాల్ హాస్పిటల్‌కు తరలించారు.

# మార్టూరులో అభివృద్ధి యాత్ర

### మార్టూరు రక్షణ న్యూస్

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ నెల 15న మార్టూరు మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. ద్వారకాపాడులో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్నిప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గంలో 13,013 మందికి రూ. 159 కోట్ల వ్యయంతో లబ్ధి చేకూరనుంది. అలాగే రూ. 57 లక్షలతో చేపట్టిన ఆర్డీఎస్ పనులను ప్రారంభించనున్నారు. వలపర్లలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సర్టిఫికెట్ల పంపిణీ జరుగుతుంది. అనంతరం మార్టూరులో అన్న క్యాంటీన్ ప్రారంభం, సీసీ రోడ్లు, ఆర్డీఎస్ పనులకు శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. రాంనగర్‌లో అంగన్వాడీ భవనం ప్రారంభం, పోషణ పక్షవాడా కార్యక్రమం ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించబడనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.



# అంబేద్కర్ ఆశయ స్మరణ



### ముండ్లమూరు రక్షణ న్యూస్

ముండ్లమూరు మండలం మారెళ్ళ, మండల కేంద్రంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సభలు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బి. హనుమంతరావు, వెల్లంపల్లి ఆంజనేయులు, కే. శ్రీను విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ మహిళల ఆస్తి హక్కు కోసం తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారని తెలిపారు. అస్పృశ్యత, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు చరిత్రాత్మకమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని ముందుకు తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిని అందరూ ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, కెవిపిఎస్, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలు నిరసన

**నాగలాపురం –ప్రిల్ 14:** నాగలాపురం పట్టణంలోని ఇంద్రానగర్ గ్రామస్తులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత ఆరువారాలగా కూలి నగదు అందడం లేదని,మంగళవారం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ గత ఆరువారాలగా కూలీ డబ్బులు అందలేదని,మా గ్రామం నుండి దాదాపుగా రెండు నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతంలో ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నారని, ఆ ప్రాంతానికి వెళ్లడానికి రవాణా సౌకర్యం కూడా లేదని,ఈ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కనీసం నీటి సౌకర్యం, ప్రాథమిక ఆరోగ్య కిట్లు కూడా అందుబాటులో లేదని,ఏదైనా ప్రమాదం జరిగితే ఆదుకోవడానికి సరైన వసతులు కూడా లేదని,పనిచేసే వారి కన్నా పనిచేయని వారి పేరు ఎక్కువగా మాస్టర్ లో ఉన్నాయని,ఇవన్నీ ఉన్నత అధికారులు కనుసైకిల్లో జరుగుతున్నట్లు ఆరోపించారు.